పీఎస్‌మాల్ నిర్మాణానికి భూమిపూజ

తిరుపతి కల్చరల్: పంగులూరి సీతమ్మ ధర్మసత్రం వారి ఆధ్వర్యంలో ముత్యాలరెడ్డి పల్లిలోని పంగులూరు సీతమ్మ నగర్ వద్ద నూతనంగా నిర్మించనున్న పీఎస్ మాల్ నిర్మాణ పనులకు ఆదివారం అత్యంత వేడుకగా భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికి పంగులూరు సీతమ్మ ధర్మసత్రం ట్రస్ట్ ప్రతినిధులు పూర్ణ కుంభ స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించి పీఎస్ మాల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. పంగులూరి సీతమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ గురుమూర్తి, మేయర్ డాక్టర్ శిరీష, డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి, ఏపీ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బా చంద్రశేఖర్, టీటీడీ మాజీ చైర్మన్ ముర్రంశెట్టి రాములు హాజరై పీఎస్ మాల్ నిర్మాణ పనులు చేపడుతున్న పంగులూరి సీతమ్మ ధర్మసత్రం ట్రస్ట్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పంగులూరి సీతమ్మ ధర్మసత్రం ట్రస్ట్ చైర్మన్ పామిడి సత్యనారాయణశెట్టి, శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ కార్యదర్శి దిండుకుర్తి నరసింహులు, కొండూరు మహేష్, నామా వరదరాజులు, రాజేష్, శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘ నేతలు పాల్గొన్నారు.


పంగులూరి సీతమ్మకు పుష్పాంజలి ఘటిస్తున్న టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

ఇంటెలిజెన్స్‌లోనూ డేటా సైన్స్‌దే ప్రధాన పాత్ర

తిరుపతి సిటీ: పోలీస్ ఇంటెలిజెన్స్ విభాగంలోనూ డేటా సైన్స్ ప్రధాన పాత్ర వహిస్తోందని విజయవాడ ఇంటెలిజెన్స్ ఎస్పీ యూ.రామ మోహన్ తెలిపారు. ఆదివారం మహిళా వర్సిటీలో ఇండి యన్ సొసైటీ ఫర్ ప్రాబబిలిటీ అండ్ స్టాటిస్టిక్స్(ఐఎస్‌పీఎస్), ఎస్వీయూ స్టాటిస్టిక్స్ విభాగం పూర్వ విద్యార్థులు, మహిళా వర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో గణాంకాలు-డేటా సైన్స్‌లో పురోగతి అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్పీ మాట్లాడుతూ తాను స్టాటిస్టిక్స్ విద్యార్థినేనని, డేటా సైన్స్‌లో స్టాటిస్టిక్స్ పాత్ర ప్రముఖ మైందన్నారు. రానున్న రోజుల్లో ప్రధాన భూమికి పోషిస్తుందని చెప్పా రు. స్టాటిస్టిక్స్ కాన్సెప్ట్, డేటా సైన్స్ ఆల్గరిథెమ్స్ మధ్య ఉన్న ఇంటర్నల్ సారూప్యతను ఆయన వివరించారు. అనంతరం 2022, 23వ బ్యాచ్‌కు చెందిన ఎస్వీయూ ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్ విభాగంలో ప్రతిభ చూపి టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులు జాహ్నవి, ప్రియాంకకు ఆయన గోల్డ్‌మెడల్స్ అందించారు. ఐఎస్‌పీఎస్ గౌరవాధ్యక్షుడు ప్రొఫెసర్ పి. రాజశేఖర్‌రెడ్డి, స్విమ్స్ సైన్స్ విభాగం డీన్ డాక్టర్ అల్లాడి మోహన్, ప్రొఫెసర్ ఎస్ఆర్. శ్రీనివాసరావు, డాక్టర్ ఎం.శివపార్వతి, డాక్టర్ ఆర్ విష్ణువర్ధన్, పి.వెంకటేశన్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


గోల్డ్‌మెడల్ అందజేస్తున్న ముఖ్య అతిథులు

రూరల్ మండలంలో తుడా చైర్మన్ పర్యటన నేడు

తిరుపతి రూరల్: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం తిరుపతి రూరల్ మండలంలోని పలు పంచాయతీల్లో తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు బ్రాహ్మణపట్టు, 11కు ముండ్లపూడి, మధ్యాహ్నం ఒంటి గంటకు కుంట్రపాకం, 3కు తనపల్లి, సాయంత్రం 5 గంటలకు ఓటేరులో పర్యటించనున్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలతో మమేకమై, పార్టీ జెండాలను ఆవిష్కరించనున్నారు.

క్లుప్తంగా

స్వయంసేవకులకు పండ్లు పంపిణీ

తిరుపతి(అలిపిరి): అయోధ్య రామ మందిర దర్శనార్థం తిరుపతి నుంచి అయోధ్యకు కొత్తగా ప్రారంభమైన ఆస్తా ఎక్స్‌ప్రెస్‌లో వెళుతున్న ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులకు ఆదివారం సాయంత్రం రైల్వే స్టేషన్‌లో పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. తిరుపతి నుంచి 200 మంది ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు అయోధ్యకు బయల్దేరారు. బీజేపీ నాయకుడు గుండాల గోపీనాథ్‌రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుబాల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి మల్లకుప్పం శేఖర్, నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, తొండమనాటి సుబ్రహ్మణ్యంరెడ్డి, ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

22న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి(అలిపిరి): శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఈ నెల 22వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్లు టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. ఆలయంలో 29 నుంచి మార్చి 8వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. 22న తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 6 నుంచి 10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారని తెలిపారు.

వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థిని ఆత్మహత్య

తిరుపతి రూరల్: వేధిస్తున్న అనారోగ్యానికి తోడు సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిల్ కావడంతో మనస్తాపం చెందిన వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం తిరుపతి ఎస్వీ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో చోటుచేసుకుంది. తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహ్మద్ తెలిపిన వివరాల మేరకు... వెదురుకుప్పం మండలం తిరుమలయ్యగారి పంచాయతీకి చెందిన టి.శశి(16) తిరుపతిలోని ఎస్వీ వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతోంది. బాలికకు ముందు నుంచే గ్యాస్ట్రిక్ సమస్య ఉంది. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలు రెండు రోజుల క్రితం వచ్చాయి. ఇందులో ఫెయిల్ కావడంతో జీవితంపై విరక్తి చెందిన శశి ఆదివారం కళాశాల వసతి గృహంలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆలస్యంగా గమనించిన రూమ్‌మేట్ ప్రవల్లిక హాస్టల్ కేర్‌టేకర్‌కు సమాచారం అందించారు. హాస్టల్ సిబ్బంది వచ్చేసరికే శశి మృతి చెందింది. శశి తల్లి మమత ఫిర్యాదు మేరకు తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహ్మద్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సీఐ తమీమ్ అహ్మద్ తెలిపారు.

శాకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


తిరుచానూరులో ర్యాలీ

తిరుచానూరు(చంద్రగిరి): మూగజీవాలను హింసించి వాటిని భుజించడం ద్వారా వచ్చే ఆరోగ్యం కన్నా సంపూర్ణ శాకాహారంతో మరింత ఆరోగ్యం సిద్ధిస్తుందని తిరుచానూరు శ్రీపద్మావతి ధ్యాన మందిరం నిర్వాహకులు తెలిపారు. ఆదివారం స్థానిక తిరుచానూరు, యోగిమల్లవరం ప్రాంతాల్లో మెగా శాకాహార సద్భావన ర్యాలీని భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తిరుమల, తిరుపతి దివ్యక్షేత్రాల పవిత్రతను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. బ్రహ్మర్షి పితామహుడు పత్రీజీ ఆశయ సాధనలో భాగంగా, మూగ జంతువుల, వన్యప్రాణుల సంరక్షణార్థమై, సకల జీవుల స్వేచ్ఛా స్వాతంత్ర్యానికై పిరమిడ్ శాకాహార ర్యాలీని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీటీడీ వీజీఓ బాలిరెడ్డి, కంచి రఘురామ్, వట్లూరి శివ, నాగకృష్ణ పాల్గొన్నారు.



ప్లకార్డులను ప్రదర్శిస్తున్న మహిళలు

గీతామకరంద గుళికలు గ్రంథం ఆవిష్కరణ


గీతమకరంద గుళికలు గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న మేడసాని మోహన్ తదితరులు

తిరుపతి కల్చరల్: విశ్వశ్రీ సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో రాస్ భవన్‌లో ఆదివారం డాక్టర్ గుడివాడ అన్నయ్య నాయుడు తెలుగులోకి అనువదించిన గీతామకరంద గుళికలు(శ్రీమద్భగవద్గీత) గ్రంథ ఆవిష్కరణ సభ ఘనంగా నిర్వహించారు. ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సహస్రవధాని డాక్టర్ మేడసాని మోహన్ పాల్గొని గీతామకరంద గుళికలు గ్రంథాన్ని ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ గోవిందస్వామి నాయుడు గ్రంథ పరిచయం చేయగా, మేడసాని గ్రంథ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత ఆచార్య మధురాంతకం నరేంద్ర తన గురువైన అన్నయ్య నాయుడుతో తన మధుర జ్ఞాపకాలు గుర్తు చేశారు. భగవద్గీత శ్లోకాలను తేట గీత పద్యాలు, భావాలు అందించిన అన్నమయ్య నాయుడిని పలువురు వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు, రచయితలు, సాహితీ వేత్తలు డాక్టర్ మాలేపాటి పురుషోత్తమాచారి, డాక్టర్ నెమలేటి కిట్టన్న, ఏనుగు అంకమ నాయుడు, ఆకుల మల్లేశ్వరరావు, డాక్టర్ మన్నవ గంగాధర్ ప్రసాద్, గొడుగు చింత గోవిందయ్య, మూరిశెట్టి గోవిందు పాల్గొన్నారు.

ప్రాంతీయ పరిమళాలు వెదజల్లే 'మేకల బండ'


మేకల బండ నవల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

తిరుపతి కల్చరల్: పాత చిత్తూరు జిల్లా ప్రాంతీయ పరిమళాలు వెదజల్లే నవల మేకల బండ అని వక్తలు కొనియాడారు. మూగజీవాల నేపథ్యంతో రాసిన ఈ నవల తాత్విక చింతనతో కూడుకున్నదిగా అభివర్ణించారు. తిరుపతి రచయిత ఆర్సీ. కృష్ణస్వామి రాజు రచించిన మేకల బండ నవల ఆవిష్కరణ సభ ఆదివారం సాయంత్రం యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగింది. శ్వేత డైరెక్టర్ భూమన్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఎస్వీ యూనివర్సిటీ తెలుగు విభాగాధిపతి ఆర్.రాజేశ్వరమ్మ పుస్తక సమీక్ష చేశారు. ఆమె మాట్లాడుతూ మనిషిలాగే మూగజీవాలకు ఆలోచనా శక్తి వస్తే అవి కూడా సంకుచిత జాడ్యాలకు గురి అవుతాయని రచయిత తెలియజేశారన్నారు. వ్యంగ్య రూపంలో ప్రస్తుత సమాజం తీరుతెన్నులను, వివిధ పాత్రల ద్వారా చురకలు అంటించారని తెలిపారు. మూగజీవాలకు కూడా స్పందించే గుణం ఉందని, వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనమీద ఉందని తెలిపారు. సహజ వాతావరణాన్ని మనిషి కలుషితం చేయడం ద్వారా జీవాలకు సైతం కృత్రిమ గర్భధారణ పద్ధతుల అవసరం వస్తోందని రచయిత ఆవేదన ఆలోచింపదగిందని తెలిపారు. వెటర్నరీ వర్సిటీ ప్రొఫెసర్ ఆర్‌వీ.సురేష్ కుమార్ మాట్లాడుతూ సజీవమైన భాషా శైలి ఈ నవలలో ఉందని, పుత్తూరు ప్రాంత స్వరం పలుకుతోందని కొనియాడారు. సాహితీ ప్రియులు డాక్టర్ మన్నవ గంగాధర్‌ప్రసాద్, మల్లారపు నాగార్జున, కందారపు మురళి, సుధాకర్‌రెడ్డి, పేరూరు బాల సుబ్రమణ్యం, టెంకాయల దామోదరం, ఏ.కృష్ణమ నాయుడు, పలువురు రచయితలు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

తిరుపతి రూరల్: మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 19న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రమేష్‌బాబు తెలిపారు. రూరల్ ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ వేముల యశోద అధ్యక్షతన ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని, మండల పరిధిలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు అందరూ హాజరు కావాలని కోరారు.

ప్రతి హామీని అమలు చేశాం..

- మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యం
- నియోజకవర్గంలో రోడ్డు లేని గ్రామం లేదు
- రూ.6.91 కోట్లతో అభివృద్ధి.. రూ.27.97 కోట్లతో సంక్షేమం
- తిరుమలనగర్‌లో ఆడంబరంగా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెల్లడి


మంగళం తిరుమలనగర్ పంచాయతీలో మాట్లాడుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి


చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు

తిరుపతి మంగళం: అందరికీ అందుబాటులో ఉంటూ.. పారదర్శకంగా ప్రజా సేవకు అంకితమవుతానని తుడా చైర్మన్, చంద్రగిరి నియోజవర్గ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మంగళం తిరుమలనగర్ పంచాయతీలో ఆదివారం ఆ పంచాయతీ వైఎస్ఆర్ సీపీ ఇన్‌చార్జ్ గుండ్రాజు శివశంకర్‌రాజు ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీముత్యాలమ్మ ఆలయంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి మహిళలు, పార్టీ శ్రేణులు పూల వర్షం, బాణసంచా పేలుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. యువత బైక్ ర్యాలీ నిర్వహించి అభిమానం చాటుకున్నారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కూడా బైక్ నడుపుతూ యువతలో ఉత్సాహాన్ని నింపారు. పార్టీ రంగులతో కూడిన గజమాలతో ఘనంగా సత్కరించారు. 'మా నమ్మకం నువ్వే జగనన్న' శీర్షికన ఏర్పాటైన అభివృద్ధి, సంక్షేమ జాబితాల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండా ఆవిష్కరణతో శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. జై జగన్ నినాదాలతో యువత హోరెత్తించారు. ఈ క్రమంలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సంక్షేమ పథకాల అమలు చిరస్మరణీయం

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో పయనిస్తోందని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు వెల్లడించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో చంద్రగిరిని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేద, మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాల్లో వెలుగులు నింపుతూ చిరస్మరణీయంగా నిలుస్తున్నాయన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సంక్షేమ ఫలాలు నేరుగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజలో పయనిస్తోందన్నారు. రోడ్డు లేని గ్రామం లేదన్నారు. నియోజకవర్గంలో ప్రతి మారుమూల గ్రామానికి రహదారి సౌకర్యాన్ని కల్పించిన ఘనత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మహిళలకు రుణ మాఫీ అని చెప్పి మోసగించిన ప్రతిపక్ష నాయకుడు.. ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు చేశారని ప్రశ్నించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మనం తిరిగి గెలిపించుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు పొందుతారన్నారు.

నిస్వార్థంగా ప్రజా సేవ

ప్రజా సేవకు నిస్వార్థంగా సంకల్పిస్తానని.. తండ్రికి తగ్గ తనయుడని అనిపించుకునే దిశగా ప్రజా సేవ చేస్తానని తనను ఆదరించి ఆశీర్వదించాలని చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రజలను కోరారు. తిరుమలనగర్ పంచాయతీలో రూ.7 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. 6,712 మంది లబ్ధిదారులకు రూ.27.97 కోట్ల సంక్షేమ నిధులు అందించామన్నారు. పార్టీ డివిజనల్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ డైరెక్టర్ గుండ్రాజు లక్ష్మీదేవి, పంచాయతీ పార్టీ ఇన్‌చార్జ్ గుండ్రాజు శివశంకర్‌రాజు, అధ్యక్షుడు మొదలియార్ రమేష్, సర్పంచ్ వకుళ, ఉప సర్పంచ్‌లు ప్రసాద్ బాబు, భైరెడ్డి రమేష్, ఎంపీటీసీ శ్రావణకుమార్, పార్టీ నాయకులు గుండ్రాజు వంశీ, దయాకర్, తుంటి సుధాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నేతలు, బైక్ ర్యాలీగా పార్టీ యువతతో వెళుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

అభివృద్ధి పనులకు రూ.50 లక్షలు కేటాయింపు

- అభివృద్ధి చేయడానికి ముందు ఉంటాం
- ఎమ్మెల్యే తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి


ఆత్మీయ విందు సమావేశంలో పాల్గొన్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

పాకాల: మండలంలోని నేంద్రగుంట, శంఖంపల్లి, ఆదినపల్లి, పులివర్తివారిపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులకు రూ.50 లక్షల నిధులు విడుదల చేసినట్లు చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం హర్షిత్‌రెడ్డి శంఖంపల్లి గ్రామానికి విచ్చేశారు. స్థానిక నాయకులు మేళతాళాలతో, మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతించారు. అలాగే గజమాలలు వేసి, శాలువాలు కప్పి మంగళ హారతులు పట్టి ఊరేగింపుగా గ్రామంలోకి వెళ్లారు. అనంతరం నిర్వహించిన ఆత్మీయ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు తెలిపిన గ్రామాల్లో సుమారు రూ.4 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం, బోర్లు, మోటార్లు, పైపులైన్లు, ధ్యాన మందిరాలు, సీసీ రోడ్లు, రచ్చబండలు నిర్మించడానికి సుమారు రూ. 50 లక్షల నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. 'మా నాన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మా అన్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అభివృద్ధి పను లు చేయడానికి ముందుంటారు, అలాగే ప్రజల సమస్యల్లో పాలుపంచుకుని, వారి కష్టాల్లో కూడా తోడుంటారు' అని గుర్తు చేశారు. తమ సంపాదనలో 75 శాతం సేవా కార్యక్రమాలకే ఖర్చు చేస్తారని, అదే బాటలో తన అన్న మోహిత్‌రెడ్డి కూడా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రజలు, కార్యకర్తలు మా కుటుంబంలో సభ్యులను, అర్ధరాత్రి, అపరాత్రి అని తేడా లేకుండా అవసరమైన ప్రతీసారి మా కుటుంబ సభ్యులు ప్రజలకు అండగా ఉంటారని విజ్ఞప్తి చేశారు. నియోజవర్గంలోని ప్రజలకు సంక్రాంతి కానుకలు, క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు, ముస్లింలకు రంజాన్ తోఫా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అలాగే కొత్తగా పెళ్లి చేసుకుంటున్న వారికి పెళ్లి కానుకలు అందజేస్తున్నట్లు తెలిపారు. కరోనా లాంటి కష్టకాలంలో ప్రతిపక్ష నాయకులు పత్తా లేకుండా పోయారని, తమ ప్రాణాలను కాపాడుకోవడానికి పారిపోయారని ఎద్దేవా చేశారు. తన నాన్న ప్రజల మధ్యలో ఉంటూ, కన్న తల్లిదండ్రులు, భార్యాబిడ్డలను చూడడానికి కూడా ఇంటికి రాకుండా ప్రజల కు కూరగాయలు, మందులు, పండ్లు, కోడిగుడ్లు సరఫరా చేసి ప్రజల కష్టాల్లో పాలుపంచుకున్నారని తెలిపారు. ఇలాంటి తండ్రికి కొడుకులుగా పుట్టడం మా అదృష్టంగా భావిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక గ్రామస్తులు మాట్లాడు తూ అడిగినా అడగకపోయినా తమ కష్టాలు తెలు సుకుని తీరుస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తమ మద్దతు పూర్తిగా అందిస్తామని, వైఎస్ఆర్ సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి, విశ్రాంత మేజర్ లోకనాథరెడ్డి, ఉప సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, బాలకృష్ణనాయుడు, మాధవనాయుడు, అనిల్, శివ, పరదేశినాయుడు, మోహన్‌నాయుడు, రాజేష్, అనిల్‌కుమార్, కుమార్, రామారావు పాల్గొన్నారు.


హర్షిత్‌రెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

క్లుప్తంగా

వారపు సంతలో భోజన వసతి



భోజనాలు పంపిణీ చేస్తున్న నాయకులు

చంద్రగిరి: వారపు సంతలో వ్యాపారాలు చేసుకునే రైతులు, వ్యాపారులకు తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఏర్పాటు చేసిన భోజనా పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. మధ్యాహ్నం 12.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సుమారు వెయ్యి మందికి భోజనాలు అందజేసినట్లు పార్టీ డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ సుమారు ఆరు నెలలుగా ప్రతి ఆదివారం సంతలో భోజనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చి వ్యాపారాలు చేసుకునే వర్తకులు, రైతులు మధ్యాహ్నం ఆకలితో పస్తులుండకూడదనే ఉద్దేశంతో తమ నాయకులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి భోజనాల పంపిణీకి సంకల్పించారన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఆదివారం రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

22న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి(అలిపిరి): శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఈ నెల 22వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్లు టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. ఆలయంలో 29 నుంచి మార్చి 8వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. 22న తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 6 నుంచి 10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారని తెలిపారు.

రూరల్ మండలంలో తుడా చైర్మన్ పర్యటన నేడు

తిరుపతి రూరల్: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం తిరుపతి రూరల్ మండలంలోని పలు పంచాయతీల్లో తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు బ్రాహ్మణపట్టు, 11కు ముండ్లపూడి, మధ్యాహ్నం ఒంటి గంటకు కుంట్రపాకం, 3కు తనపల్లి, సాయంత్రం 5 గంటలకు ఓటేరులో పర్యటించనున్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలతో మమేకమై, పార్టీ జెండాలను ఆవిష్కరించనున్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

తిరుపతి రూరల్: మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 19న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రమేష్‌బాబు తెలిపారు. రూరల్ ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ వేముల యశోద అధ్యక్షతన ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని, మండల పరిధిలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు అందరూ హాజరు కావాలని కోరారు.

శాకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



తిరుచానూరులో ర్యాలీ

తిరుచానూరు(చంద్రగిరి): మూగజీవాలను హింసించి వాటిని భుజించడం ద్వారా వచ్చే ఆరోగ్యం కన్నా సంపూర్ణ శాకాహారంతో మరింత ఆరోగ్యం సిద్ధిస్తుందని తిరుచానూరు శ్రీపద్మావతి ధ్యానమందిరం నిర్వాహకులు తెలిపారు. ఆదివారం స్థానిక తిరుచానూరు, యోగిమల్లవరం ప్రాంతాల్లో మెగా శాకాహార సద్భావన ర్యాలీని భారీ ఎత్తున నిర్వహించారు. వారు మాట్లాడుతూ... తిరుమల, తిరుపతి దివ్యక్షేత్రాల పవిత్రతను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. బ్రహ్మర్షి పత్రీజీ ఆశయ సాధనలో భాగంగా పిరమిడ్ శాకాహార ర్యాలీని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. టీటీడీ వీజీఓ బాలిరెడ్డి, కంచి రఘురామ్, వట్లూరి శివ, నాగకృష్ణ పాల్గొన్నారు.

పుట్టాలమ్మ కుంభాభిషేకం

చంద్రగిరి: ఆర్ఎఫ్ రోడ్డులోని శ్రీశ్యామలాంబ సమేత మల్లేశ్వరాలయ త్రయాహ్నిక జీర్ణోద్ధరణ కుంభాభిషేక మహోత్సవం వైభవంగా సాగుతోంది. రెండో రోజు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం గణపతి ప్రార్థన, కలశ స్థాపనం, వేదికారాధన, అగ్నిప్రతిష్ఠ, గణపతి, నవగ్రహ, రుద్ర, దుర్గా, సుబ్రహ్మణ్య, దేవీదేవతా దీక్షా హోమాలు, ప్రతిష్ఠామూర్తులకు పంచామృత అభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. సోమవారం ఉదయం 10.27 గంటలకు మేష లగ్నంలో స్వామివారి ఆలయ మహా కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు శివకుమార్‌శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రతి హామీని అమలు చేశాం..

- మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యం
- నియోజకవర్గంలో రోడ్డు లేని గ్రామం లేదు
- రూ.6.91 కోట్లతో అభివృద్ధి.. రూ.27.97 కోట్లతో సంక్షేమం
- తిరుమలనగర్‌లో ఆడంబరంగా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెల్లడి



జగనన్న అందించిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు

తిరుపతి మంగళం: అందరికీ అందుబాటులో ఉంటూ.. పారదర్శకంగా ప్రజా సేవకు అంకితమవుతానని తుడా చైర్మన్, చంద్రగిరి నియోజవర్గ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మంగళం తిరుమలనగర్ పంచాయతీలో ఆదివారం ఆ పంచాయతీ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గుండ్రాజు శివశంకర్‌రాజు ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీముత్యాలమ్మ ఆలయంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి మహిళలు, పార్టీ శ్రేణులు పూల వర్షం, బాణసంచా పేలుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. యువత బైక్ ర్యాలీ నిర్వహించి అభిమానం చాటుకున్నారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కూడా బైక్ నడుపుతూ యువతలో ఉత్సాహాన్ని నింపారు. పార్టీ రంగులతో కూడిన గజమాలతో ఘనంగా సత్కరించారు. 'మా నమ్మకం నువ్వే జగనన్న' శీర్షికన ఏర్పాటైన అభివృద్ధి, సంక్షేమ జాబితాల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండా ఆవిష్కరణతో శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. జై జగన్ నినాదాలతో యువత హోరెత్తించారు. ఈ క్రమంలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సంక్షేమ పథకాల అమలు చిరస్మరణీయం

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో పయనిస్తోందని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు వెల్లడించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో చంద్రగిరిని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేద, మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాల్లో వెలుగులు నింపుతూ చిరస్మరణీయంగా నిలుస్తున్నాయన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సంక్షేమ ఫలాలు నేరుగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజలో పయనిస్తోందన్నారు. రోడ్డు లేని గ్రామం లేదన్నారు. నియోజకవర్గంలో ప్రతి మారుమూల గ్రామానికి రహదారి సౌకర్యాన్ని కల్పించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మహిళలకు రుణ మాఫీ అని చెప్పి మోసగించిన ప్రతిపక్ష నాయకుడు.. ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు చేశారని ప్రశ్నించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మనం తిరిగి గెలిపించుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు పొందుతారన్నారు.

నిస్వార్థంగా ప్రజా సేవ

ప్రజా సేవకు నిస్వార్థంగా సంకల్పిస్తానని.. తండ్రికి తగ్గ తనయుడని అనిపించుకునే దిశగా ప్రజా సేవ చేస్తానని తనను ఆదరించి ఆశీర్వదించాలని చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రజలను కోరారు. తిరుమలనగర్ పంచాయతీలో రూ.7 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. 6,712 మంది లబ్ధిదారులకు రూ.27.97 కోట్ల సంక్షేమ నిధులు అందించామన్నారు. పార్టీ డివిజనల్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ డైరెక్టర్ గుండ్రాజు లక్ష్మీదేవి, పంచాయతీ పార్టీ ఇన్‌చార్జ్ గుండ్రాజు శివశంకర్‌రాజు, అధ్యక్షుడు మొదలియార్ రమేష్, సర్పంచ్ వకుళ, ఉప సర్పంచ్‌లు ప్రసాద్ బాబు, బైరెడ్డి రమేష్, ఎంపీటీసీ శ్రావణకుమార్, పార్టీ నాయకులు గుండ్రాజు వంశీ, దయాకర్, తుంటి సుధాయాదవ్ పాల్గొన్నారు.







మంగళం తిరుమలనగర్‌లో మాట్లాడుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న పార్టీ శ్రేణులు, బైక్ ర్యాలీగా పార్టీ యువతతో వెలుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

ఎమ్మెల్యే పెళ్లి కానుక అందజేత



చంద్రగిరిలో ఎమ్మెల్యే వివాహ కానుక పంపిణీ



దోర్నకంబాలలో ఎమ్మెల్యే వివాహ కానుకను అందజేస్తున్న నాయకులు

చంద్రగిరి: ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందజేసిన ఎమ్మెల్యే వివాహ కానుకను ఆదివారం ఆ పార్టీ నాయకులు అందజేశారు. ఆర్ఎఫ్ రోడ్డుకు చెందిన దీపిక, విక్రమ్ అదే విధంగా మండలంలోని దోర్నకంబాల పంచాయతీకి చెందిన ప్రవీణ, కేశవులు, రోహిణి రాజ్, పూజలకు వివాహం నిశ్చయమైంది. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పసల నాగరాజు నూతన వధూవరులకు ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలు పంపించిన బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, భాసికాలు, ముహూర్తపు పట్టు వస్త్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, అమ్మవారి పసుపు–కుంకుమతో కూడిన కానుకను అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పాకాలలో..



పెళ్లి కానుకను అందజేస్తున్న నాయకులు

పాకాల: ఉప్పరపల్లి పంచాయతీ రామిరెడ్డిగారిఇండ్లు గ్రామంలో ఒక్కటి కాబోతున్న నూతన వధూవరులకు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పెళ్లి కానుకను అందజేశారు. ఆదివారం ఒక్కటి కాబోయే దంపతులు ఎ.రూపేష్, ఎం.జ్యోత్స్నలకు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు చేతుల మీదుగా బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, భాసికాలు, పట్టు వస్త్రాలు, గ్రీటింగ్ కార్డు, తిరుమల శ్రీవారి ప్రసాదంను అందజేశారు. అలాగే కలకాలం సంతోషంగా ఉండాలని నాయకులు కాబోయే దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరీశంకర్‌రాజు, అన్నబాబు, మునిరత్నంరెడ్డి, భాస్కర్‌నాయుడు, ఎంపీటీసీ సురేష్, సుబ్రమణ్యంరెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

తుడా నిధులతో ఎనలేని అభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలాన్ని తుడా పరిధిలోకి తీసుకొచ్చి ఆ నిధులతో ఎనలేని అభివృద్ధి సాధించినట్లు చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి అన్నారు. ఆదివారం చిన్నగొట్టిగల్లులో జరిగిన సమావేశంలో వారిద్దరూ మాట్లాడుతూ తుడా పరిధిని విస్తరించి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. తుడా నిధులతో గ్రామాల్లో జగనన్న సమావేశ మందిరాలు, ధ్యాన మందిరాలు, సిమెంటు రోడ్లు, బీటీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, శ్మశాన వాటికలు, కర్మక్రియల భవనాలు, వాటర్ ప్లాంట్లు, నూతనంగా తాగునీటి బోరుబావులు తవ్వించడం, డ్రైనేజీ కాలువలు తదితర పనులు చేపట్టి గ్రామాల్లో అధునాతన హంగులతో కూడిన అభివృద్ధిని చేపట్టారన్నారు. దాదాపు రూ.40 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. సంక్షేమం విషయానికి వస్తే దాదాపు 6000 కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయన్నారు. అర్హతే ప్రామాణికంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలను గ్రామ, వార్డు వలంటీర్లు నేరుగా ఇంటికి చేర్చుతున్నారన్నారు. తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధికి అవసరమైన నిధులను అందించి గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభివృద్ధికి కృషి చేస్తాం

పాకాల: రాష్ట్రంలోని బీసీల అభివృద్ధికి కృషి చేస్తూ, వారికి ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగరాజగౌడ్ తెలిపారు. ఆదివారం మండలంలోని కె.వడ్డేపల్లిలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ ఆత్మీయ గౌరవసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడిగా పాలకల సుబ్రమణ్యంను ఎన్నుకున్నారు. ఈ సమావేశాన్ని ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు, స్టేట్ డైరెక్టర్ రఘుపతి, ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ ఆచార్య, నియోజవర్గం అధ్యక్షుడు జగదీశ్వర్, వాసు పాల్గొన్నారు. పాలకల రమణ, మునిరాజు, మురళి, రామూర్తి, పురుషోత్తం, మునస్వామి, మురగయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు రూ.50 లక్షలు కేటాయింపు

- అభివృద్ధి చేయడానికి ముందు ఉంటాం
- ఎమ్మెల్యే తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి



ఆత్మీయ విందు సమావేశంలో పాల్గొన్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

పాకాల: మండలంలోని నేంద్రగుంట, శంఖంపల్లి, ఆదినపల్లి, పులివర్తివారిపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులకు రూ.50 లక్షల నిధులు విడుదల చేసినట్లు చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం హర్షిత్‌రెడ్డి శంఖంపల్లి గ్రామానికి విచ్చేశారు. స్థానిక నాయకులు మేళతాళాలతో, మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతించారు. అలాగే గజమాలలు వేసి, శాలువాలు కప్పి మంగళ హారతులు పట్టి ఊరేగింపుగా గ్రామంలోకి వెళ్లారు. అనంతరం నిర్వహించిన ఆత్మీయ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు తెలిపిన గ్రామాల్లో సుమారు రూ.4 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం, బోర్లు, మోటార్లు, పైపులైన్లు, ధ్యాన మందిరాలు, సీసీ రోడ్లు, రచ్చబండలు నిర్మించడానికి సుమారు రూ.50 లక్షల నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. 'మా నాన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మా అన్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అభివృద్ధి పనులు చేయడానికి మందుంటారు, అలాగే ప్రజల సమస్యల్లో పాలుపంచుకుని, వారి కష్టాల్లో కూడా తోడుంటారు' అని గుర్తు చేశారు. తమ సంపాదనలో 75 శాతం సేవా కార్యక్రమాలకే ఖర్చు చేస్తారని, అదే బాటలో తన అన్న మోహిత్‌రెడ్డి కూడా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రజలు, కార్యకర్తలు మా కుటుంబంలో సభ్యులను, అర్ధరాత్రి, అపరాత్రి అని తేడా లేకుండా అవసరమైన ప్రతీసారి మా కుటుంబ సభ్యులు ప్రజలకు అండగా ఉంటారని విజ్ఞప్తి చేశారు. నియోజవర్గంలోని ప్రజలకు సంక్రాంతి కానుకలు, క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు, ముస్లింలకు రంజాన్ తోఫా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అలాగే కొత్తగా పెళ్లి చేసుకుంటున్న వారికి పెళ్లి కానుకలు అందజేస్తున్నట్లు తెలిపారు. కరోనా లాంటి కష్టకాలంలో ప్రతిపక్ష నాయకులు పత్తా లేకుండా పోయారని, తమ ప్రాణాలను కాపాడుకోవడానికి పారిపోయారని ఎద్దేవా చేశారు. తన నాన్న ప్రజల మధ్యలో ఉంటూ, కన్న తల్లిదండ్రులు, భార్యాబిడ్డలను చూడడానికి కూడా ఇంటికి రాకుండా ప్రజలకు కూరగాయలు, మందులు, పండ్లు, కోడిగుడ్లు సరఫరా చేసి ప్రజల కష్టాల్లో పాలుపంచుకున్నారని తెలిపారు. ఇలాంటి తండ్రికి కొడుకులుగా పుట్టడం తమ అదృష్టంగా భావిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక గ్రామస్తులు మాట్లాడుతూ అడిగినా అడగక పోయినా తమ కష్టాలు తెలుసుకుని తీరుస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని భరోసా కల్పించారు.

వలంటీర్లకు వందనానికి విశేష స్పందన

- ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబం కానుకకు అంతా ఫిదా
- ఆత్మీయతలో తండ్రిని మించిపోయాడని మోహిత్‌రెడ్డిపై ప్రశంసలు

తిరుపతి రూరల్: ప్రాణాలను పణంగా పెట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడప గడపకు అందించడంలో కీలకంగా ఉన్న వలంటీర్లను సన్మానించే కార్యక్రమం చంద్రగిరిలో గ్రాండ్ సక్సెస్ అయింది. ఎస్వీ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గం పరిధిలోని 2137 మంది వలంటీర్లు హాజరయ్యారు. రికార్డు స్థాయిలో వేలాది మందికి సన్మాన కార్యక్రమం కావడంతో ఆడిటోరియం వలంటీర్లతో నిండిపోయింది. మోహిత్‌రెడ్డి ఆడిటోరియంలోకి అడుగుపెట్టే సమయంలో, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో చంద్రగిరి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలప్పుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తెరపైన కనిపించినప్పుడు ఈలలు, చప్పట్లతో ఆడిటోరియం మార్మోగింది. 'మా బలం...బలగం మీరే' అంటూ వలంటీర్లను ఉద్దేశించి మోహిత్‌రెడ్డి ప్రసంగించినప్పుడు...సిద్ధం.... అంటూ పిడికిలి బిగించి మేము సైతం మీ వెంటే...అంటూ వలంటీర్లు నినదించారు. గంటలపాటు సొంత నిధులతో కొనుగోలు చేసిన గిఫ్ట్ బ్యాగ్‌ను వారికి అందించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఓర్పునకు వలంటీర్లు ఫిదా అయ్యారు.

చంద్రగిరిలో ఉండడం గొప్పవరం



చంద్రగిరి నియోజకవర్గంలో వలంటీర్‌గా పని చేయడం గొప్పవరం. విజన్ ఉన్న నాయకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి. ఉన్నత చదువులు చదివి కూడా ఎక్కడా ఈ సేవా కార్యక్రమాలు చేయడం ఏంటీ అనే భావన లేకుండ త్రికరణశుద్ధిగా పనిచేస్తున్నాం. సేవ చేయడం అనేది ఒక బాధ్యతగా ఫీల్ అవుతున్నాం. **–కుసుమ, చంద్రగిరి**

సొంత కుటుంబంలా ఆదరణ



ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిని సొంత కుటుంబంలా ఆదరిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో సేవలు అందించే వలంటీర్లకు ప్రత్యేక గౌరవం కల్పిస్తున్నారు. అందుకే తారతమ్యాలు లేకుండా నియోజకవర్గంలోని 2137 మందిని ఒక్కచోటకి చేర్చి సన్మానించడమే కాకుండా వారికి ప్రత్యేకంగా కానుకను అందించడం చెవిరెడ్డి కుటుంబానికే సాధ్యమైంది. **–రెడ్డెమ్మ, రామిరెడ్డిగారిపల్లి**

ఆ గౌరవం మాటల్లో చెప్పలేం..



పేదలకు సేవ చేసే సమయంలో వారు చూపే ఆప్యాయత, గౌరవం మాటల్లో చెప్పలేం. తల్లిదండ్రులకు సేవ చేసినట్లే ఉంటుంది ఈ ఉద్యోగం కూడా. ఎందుకంటే మన కుటుంబాల మధ్యే విధులు నిర్వర్తిస్తున్నాం కాబట్టే. ఎవడో వచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తారనే ఎదురు చూడకుండా, మనమే మన కుటుంబాలకు అన్ని పథకాలను అందించే అవకాశం జగనన్న కల్పించాడు. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటాం. **–మునిలక్ష్మి, బ్రాహ్మణపట్టు**

పార్టీలు, రాజకీయాలకు అతీతంగా సేవ



చంద్రగిరి నియోజకవర్గంలో అర్హతే ప్రామాణికంగా పార్టీలు, కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను అందించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తుంటారు. అందువల్లే చంద్రగిరి వలంటీర్లకు రాష్ట్ర వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు లభిస్తున్నాయి. **–అమరావతి, చంద్రగిరి**

వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థిని ఆత్మహత్య

తిరుపతి రూరల్: వేధిస్తున్న అనారోగ్యానికి తోడు సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిల్ కావడంతో మనస్తాపం చెందిన వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం తిరుపతి ఎస్వీ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో చోటుచేసుకుంది. తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహ్మద్ తెలిపిన వివరాల మేరకు.. వెదురుకుప్పం మండలం తిరుమలయ్యగారి పంచాయతీకి చెందిన టి.శశి (16) తిరుపతిలోని ఎస్వీ వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతోంది. బాలికకు ముందు నుంచే గ్యాస్ట్రిక్ సమస్య ఉంది. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలు రెండురోజుల క్రితం వచ్చాయి. ఇందులో ఫెయిల్ కావడంతో జీవితం పై విరక్తి చెందిన శశి ఆదివారం కళాశాల వసతి గృహంలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆలస్యంగా గమనించిన రూమ్‌మేట్ ప్రవల్లిక హాస్టల్ కేర్‌టేకర్‌కు సమాచారం అందించారు. హాస్టల్ సిబ్బంది వచ్చేసరికే శశి మృతి చెందింది. శశి తల్లి మమత ఫిర్యాదు మేరకు తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహ్మద్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సీఐ తమీమ్ అహ్మద్ తెలిపారు.

పీవీపురంలో పరుష పందాలు



ఉరకలేస్తున్న కోడెగిత్త



దూసుకెళ్తున్న కోడెగిత్తలు

రామచంద్రాపురం: మండలంలోని పీవీపురంలో ఆదివారం జల్లికట్టు నిర్వహించారు. వందల మంది జనంతో గ్రామం జనసంద్రమైంది. ఉదయం పశువుల కొమ్ములకు రంగులను పూసి అందంగా తయారు చేశారు. కొయ్యతో చెక్కిన పలకలు, రంగు కాగితాలు, వివిధ రకాల దేవుళ్ల బొమ్మలను అతికించి, డప్పులు కొట్టి పశువులను జనంలోకి వదిలారు. యువకులు పశువులను నిలువరించి వాటి కొమ్ములకు ఉన్న బహుమతులను సొంతం చేసుకోవడానికి పోటీ పడ్డారు. కొంతమంది పశువుల యజమానులు తమకు నచ్చిన నాయకుల చిత్రాలను, వివిధ దేవుళ్లను బొమ్మలను పలకలకు అతికించారు. అనంతరం జల్లికట్టు తిలకించడానికి వచ్చిన ప్రజలకు అన్నదానం చేశారు.